నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# మహబూబాబాద్

శుక్రవారం 20 అక్టోబర్ 2023
FRIDAY, OCTOBER 20, 2023
MAHABUBABAD
పేజీలు : 12 PAGES

## ఎర్రబెల్లికి బీ ఫామ్

### సీఎం కేసీఆర్ చేతులమీదుగా అందుకున్న పాలకుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి

దేవరుప్పుల: పంచాయతీరాజ్ శాఖ మంత్రి, పాలకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు సీఎం కేసీఆర్ గురువారం సాయంత్రం హైదరాబాద్‌లో బీ ఫామ్ అందజేశారు. దీంతో బీఆర్ఎస్ పార్టీ స్థానిక శ్రేణులు సంబురాలు జరుపుకొన్నారు.



సీఎం కేసీఆర్ చేతులమీదుగా బీ ఫామ్ అందుకుంటున్న మంత్రి, పాలకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు



బీఆర్ఎస్‌లో చేరిన ఉప్పరగూడెం కాంగ్రెస్ నాయకులతో మంత్రి దయాకర్‌రావు, ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ సుధాకర్‌రావు

## కార్యకర్తలే కథానాయకులు కావాలి

### పార్టీ గెలుపు కోసం కష్టపడి పనిచేయాలి

- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి..
- ఓట్లు అడిగే దమ్ము, ధైర్యం బీఆర్ఎస్‌కే ఉంది..
- ఓటమి భయంతోనే బీజేపీ అసత్య ప్రచారాలు
- రేవంత్ రెడ్డి 420.. ఓ బ్రోకర్
- ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి ఎర్రబెల్లి
- ఎన్నికల టూరిస్టులను నమ్మొద్దు
- ఆరోగ్యశ్రీ ట్రస్టు చైర్మన్ సుధాకర్‌రావు
- బీఆర్ఎస్‌లో చేరిన ఉప్పరగూడెం, వడ్డెకొత్తపల్లి కాంగ్రెస్ నాయకులు

8లో



అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శశాంక

## ఎన్నికలకు చకచకా ఏర్పాట్లు

- 24 మంది నోడల్ అధికారులు
- 3,500 మంది ఎన్నికల సిబ్బంది.. త్వరలో అందరికీ శిక్షణ

2



బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మాట్లాడుతున్న మంత్రి సత్యవతిరాథోడ్ పక్కన చీఫ్ విప్ దాస్యం, ఎమ్మెల్సీ పోచంపల్లి, ఎంపీలు దయాకర్, కవిత

# కాంగ్రెస్ షో అట్టర్ ఫ్లాప్

- కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఆరు హామీలు ఎందుకు అమలు చేయడం లేదు
- రాహుల్ గాంధీ మాటలు హాస్యాస్పదం
- మేడారం జాతరకు జాతీయ హోదా ఇప్పుడు గుర్తుకొచ్చిందా?
- విభజన హామీలపై పార్లమెంట్‌లో ఎప్పుడైనా మాట్లాడారా?
- కాంగ్రెస్ తెచ్చిన పోడు చట్టంతో గిరిజనులకు అన్యాయం
- ఢిల్లీ నాయకుల నిర్ణయాలు గల్లీ ప్రజలకు అవసరం లేదు
- కేసీఆర్ పాలనలోనే ములుగు ప్రాంతం అభివృద్ధి
- ములుగులో గులాబీ జెండా ఎగురవేస్తాం
- విలేకరుల సమావేశంలో మంత్రి సత్యవతిరాథోడ్
- రాజకీయ లబ్ధి కోసమే రాహుల్ పర్యటన
- ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి
- హాజరైన చీఫ్ విప్ దాస్యం, ఎంపీలు పసునూరి, కవిత

IV

### రాహుల్, ప్రియాంక గాంధీల ములుగు పర్యటనకు ఆదరణ కరువు

కాంగ్రెస్ ములుగు సభ అట్టర్ ఫ్లాప్ అయిందని, ఆ పార్టీ అగ్రనేతలు రాహుల్, ప్రియాంకా గాంధీల మాటలకు ప్రజల నుంచి కనీసం స్పందన కూడా లభించలేదని స్త్రీ, శిశు, గిరిజన సంక్షేమ శాఖల మంత్రి సత్యవతిరాథోడ్ ఎద్దేవా చేశారు. గురువారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీలు దయాకర్, కవితతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఢిల్లీ నేతల మాటలను గల్లీ ప్రజలు విశ్వసించరని, అరవై ఏళ్లు ఉమ్మడి రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ కనీసం రామప్ప ఆలయాన్ని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఇప్పుడు అధికారదాహంతో జాతీయ హోదా కల్పిస్తామని చెప్పడం హాస్యాస్పదమని, విభజన హామీలపై ఏనాడైనా రాహుల్ గాంధీ, రేవంత్ మాట్లాడారా? అని ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలోనే ములుగు ప్రాంతం అభివృద్ధి చెందిందని, ఈ సారి ఇక్కడ గులాబీ జెండా ఎగురవేస్తామని స్పష్టం చేశారు. రాజకీయ లబ్ధి కోసమే రాహుల్ ములుగులో పర్యటించారని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. - హనుమకొండ, అక్టోబర్ 19

## మళ్లీ గెలిపిస్తే పాలేరులా పనిచేస్తా..

8వ పేజీలో..

### ఒక్కో కార్యకర్త 200 మంది ఓటర్లు టార్గెట్‌గా పని చేయాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్, బీఆర్ఎస్‌కు జై కొడుతున్న కార్యకర్తలు

- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- ఒక్కచాన్స్ అంటూ వచ్చే వారికి అవకాశం ఇవ్వొద్దు
- మానుకోటను ఇండస్ట్రియల్ హబ్‌గా మారుస్తా..
- బీఆర్ఎస్ గెలుపునకు 35 రోజులు కష్టపడండి
- ఎమ్మెల్యే శంకర్‌నాయక్

## బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అద్భుతం

- సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి, సంక్షేమం
- డోర్నకల్ ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్

8

డోర్నకల్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్

